ఆకట్టుకున్న నమూనాలు

■ సైన్స్‌ఫెయిర్‌తో మేధాశక్తి పెరుగుతుంది ■ ఎమ్మెల్యే అబ్దుల్లా బలాల

మలక్‌పేట, ఫిబ్రవరి 28: సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్య విద్యార్థులను సమాజ నిర్మాతలుగా తీర్చిదిద్దుతుందని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మూసారాంబాగ్ శ్రీపురం కాలనీలోని నిశాంగి గ్లోబల్ పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఎక్స్‌పో-2024 సైన్స్ ప్రదర్శనను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో అన్నిరంగాలు సైన్స్‌తోనే ముడిపడి ఉన్నాయన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలను తిలకించగా, ఓ విద్యార్థి గ్రహాలు, వాటి కక్షలపై వివరించిన విధానాన్ని చూసి ఆశ్చర్యపోయిన ఆయన, విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

■ మలక్‌పేట: సాంకేతిక విద్యతోనే సరికొత్త ఆవిష్కరణలు సాధ్యమని, సాంకేతిక విద్యతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ లభించనుందని నిజాం కళాశాల బయోటెక్నాలజీ హెడ్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఆర్ అండ్ డీ సెల్ డైరెక్టర్ డాక్టర్ సాంబశివ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని దిల్‌సుఖ్‌నగర్‌లోని ఐడీయల్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో బుధవారం నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక రంగంతోనే అన్నిరంగాల అభివృద్ధి సాధ్యమన్నారు. నేడు శాస్త్ర సాంకేతిక రంగాలు ఎంతో అభివృద్ధిని సాధించాయని, వాటి ఫలితమే నేడు అంతరిక్షంలో సాధిస్తున్న ప్రగతి అని పేర్కొన్నారు. అనంతరం ఓయూ సీఎస్ఈ డిపార్ట్‌మెంట్ సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ సుఖన్య మాట్లాడుతూ సైన్స్ మరింత అభివృద్ధి చెందాలంటే విద్యార్థులు సాంకేతిక విద్యను ఎంచుకోవాలని,సరికొత్త ఆవిష్కరణల దిశగా కృషి చేయాలని సూచించారు. ఐడీయల్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన్, లైఫ్ సైన్సెస్ డీన్ సుమీలారెడ్డి, బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్‌ల విభాగాల అధ్యాపకులు గాయత్రీ, సుచిత, న్యూట్రీషియన్ విభాగం అధ్యాపకురాలు జాహ్నవి పాల్గొన్నారు.

■ ఆర్కేపురం: ప్రాక్టికల్‌గా నేర్చుకుంది జీవిత కాలం గుర్తుంటుందని ఇస్రో సైంటిస్ట్ క్రిష్ణకిశోర్‌బాబు అన్నారు. బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం, సీవీ రామన్ జయంతి సందర్భంగా ఆర్కేపురం డివిజన్ భాష్యం పాఠశాలలో ఏర్పాటు చేసిన రామన్ సైన్స్ ఎడ్యూ ఎక్స్ పో-2023-24 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై భాష్యం పాఠశాల జడ్ ఈవో అంకమ్మరావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రదర్శించిన 250 నూతన ఆవిష్కరణలు ఎంతో ఆకట్టుకున్నాయని తెలిపారు. కార్యక్రమంలో భాష్యం హైదరాబాద్ సీఈవో చైతన్య, ప్రిన్సిపాల్ అప్పారావు, లిటిల్ చాంప్స్ ప్రిన్సిపాల్ అనుపమ పాల్గొన్నారు.

■ సైదాబాద్: నోబెల్ బహుమతి అవార్డు గ్రహీత సీవీ రామన్ జయంతిని పురస్కరించుకుని చంపాపేట శ్రీత్రివేణి పాఠశాల ఆవరణలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్ట్ గ్యాలరీలో 250పైగా ఎగ్జిబిట్స్ ప్రదర్శనలో విద్యార్థులు ఏర్పాటు చేయటంతో పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తమ విద్యార్థులు తమ శక్తియుక్తులను ఆలోచనలు మేధా సంపత్తిని తమ ఎగ్జిబిట్స్ ద్వారా తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి తమ సత్తాను చాటారని ఆయన కొనియాడారు. ప్రిన్సిపాల్ శారద, వైస్ ప్రిన్సిపాల్ సిద్ధిరాం పాల్గొన్నారు.

మూసారాంబాగ్ శ్రీపురం కాలనీలోని పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శనలను తిలకిస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల

■ మలక్‌పేట: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని దిల్‌సుఖ్‌నగర్‌లోని శ్రీసాయి డిగ్రీ, పీజీ కళాశాలలో నిర్వహించిన విద్య, వైజ్ఞానిక ప్రదర్శన 'అన్వేష్-24 విద్యార్థుల మేధాశక్తికి దర్పణం పట్టింది, విద్యార్థులు ప్రదర్శించిన అనేక ప్రదర్శనలు సందర్శకులను అబ్బుర పరిచాయి. ఈ సందర్భంగా శ్రీసాయి డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ దిలీప్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిఉన్న మేధాశక్తిని వెలికితీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ దిలీప్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసాచార్యులు, సైన్స్ హెడ్ ఆఫ్ ద డిపార్ట్‌మెంట్ అధ్యాపకులు సుష్మా, కీర్తి, మౌనిక, షర్మిళ, న్యాయ నిర్ణేతలుగా అనురాధ, మరిజు, నజీరా, శేఖర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

■ వనస్థలిపురం: విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాలపై పట్టు సాధించాలని నాగార్జున విద్యాసంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి అన్నారు. బుధవారం నాగార్జున స్కూల్ మాంటెస్సోరి, ఐఐటీ ఒలంపియాడ్ వనస్థలిపురం బ్రాంచిలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చిన్నారులు రూపొందించిన నమూనాలను చూసి అభినందించారు. ప్రదర్శనలో ఉంచిన చంద్రాయాన్, కే బుల్ బ్రిడ్జి, ఆధునిక వ్యవసాయం, భారతీయ సం స్కృతి నమూనాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నాగార్జున విద్యాసంస్థల డీన్ ఎస్ రాజశేఖర్, సీఏవో శేషారావు, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి, ఇన్‌చార్జిలు, ఉపాధ్యాయు లు, పాల్గొన్నారు.

ఎగ్జిబిట్స్ ప్రదర్శన

హయత్‌నగర్ : హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్‌లోని శ్రీచైతన్య పాఠశాలలో 'నేషనల్ సైన్స్ డే' సంబురాలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి శ్రీచైతన్య పాఠశాల ఏజీఎం సతీశ్, జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ జితేందర్, జోనల్ ప్రైమరీ కోఆర్డినేటర్ సోమేశ్వరి, ఆర్ఐ వెంకట్‌రెడ్డి హాజరై మాట్లాడారు. విద్యార్థుల మెదళ్లలో విజ్ఞాన బీజాలు నాటి, నూతన ఆవిష్కరణలు చేయడానికి సైన్స్ ఎక్స్‌పో ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అంజీదేవి, అకాడమిక్ డీన్ రఘుపతి, ప్రైమరీ ఇన్‌చార్జి స్వరూప రాణి, ఏఓ ప్రమోద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేస్ట్ వాటర్ ట్రీట్‌మెంట్‌కు సంబంధించి విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్



విద్యార్థులు ప్రదర్శించిన మెడిసిన్ ఏటీఎం

చంద్రయాన్ నమూనాను పరిశీలిస్తున్న స్కూల్ చైర్మన్ విఠల్‌రెడ్డి,తదితరులు

అసిస్టెంట్ ప్రొఫెసర్, ఆర్‌అండ్‌డీ సెల్ డైరెక్టర్ డాక్టర్ సాంబశివను జ్ఞాపికతో సత్కరిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన్

సైన్స్ ఎడ్యూ ఎక్స్ పో సందర్భంగా వివిధ వేషధారణలో విద్యార్థులు

ఎగ్జిబిట్స్‌ను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకుంటున్న పాఠశాల డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి

టైలర్స్ డే వేడుకల్లో మాట్లాడుతున్న బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

దర్జీల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

ఆర్కేపురం, ఫిబ్రవరి 28 : రాష్ట్ర ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే సామాజిక, ఆర్థిక, కుల సర్వేతో బలహీన వర్గాల జీవితాలలో మంచి రోజులు వస్తాయని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్‌రావు అన్నారు. బుధవారం కొత్తపేటలోని బాబూ జగ్జీవన్‌రామ్ భవన్‌లో తెలంగాణ మేరు సంఘం ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ టైలర్స్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఈ విలియమ్స్ హోవే చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుట్టుమిషన్ కనిపెట్టిన ఈడబ్ల్యూఓ స్మారకార్థం ప్రపంచ టైలర్స్ దినోత్సవం జరుపుకోవడం సముచితంగా ఉందన్నారు. రాష్ట్రంలోని దర్జీ కులస్తుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. పేద వర్గాల సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని చూపించే దిశగా ప్రభుత్వం కుల గణనతో ముందుకు రావడం గొప్ప నిర్ణయమన్నారు. ఎంపీ అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రజలందరికీ అన్ని వేళల అందుబాటులో ఉంటానని ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తన దృష్టికి తీసుకొస్తే ప్రభుత్వానికి నివేదించి సహకారం అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షుడు తాళ్ల వెంకట్రావు, మేరు సంఘం రాష్ట్ర ప్రతినిధులు కొవ్వూరు భాస్కరరావు, పొడిశెట్టి నరసింహారావు, వెంకటేశ్, బాబా చంద్రపాల్, సంగేవార్, రావి పాపన్న, కీర్తిశేఖర్ పాల్గొన్నారు.

శాస్త్ర వేత్తల పరిశోధనలతో గొప్ప ఫలితాలు

సైన్స్ దినోత్సవంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ రాధిక

బడంగ్‌పేట, ఫిబ్రవరి28: దేశం కోసం సీవీ రామన్ వివిధ విభాగాలలో గొప్ప పరిశోధనలు చేసి మంచి ఫలితాలు సాధించడానికి కారణమయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాధిక అన్నారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. వక్తలను శాలువతో సత్కరించారు. సాంకేతిక పరిజ్ఞానం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. డాక్టర్ శ్రీనివాస్,ప్రిన్సిపాల్ అనిల్ కుమార్, చందోజీ రామ్, డాక్టర్ కిరణ్ మై, రాంగోపాల్ రెడ్డి, తనుజా , రాజేశ్వరి, శ్రీనివాస్ , సురేశ్, వెంకన్న, సురేందర్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనలు

సైదాబాద్, ఫిబ్రవరి 28 : భౌతిక శాస్త్రవేత్త సీవీ రామన్ జయంతిని పురస్కరించుకుని బుధవారం సైదాబాద్ సరస్వతీనగర్ కాలనీలోని గీతాంజలి విద్యాలయ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకున్నారు. విద్యార్థులు తయారు చేసిన ఎగిబ్జిట్స్‌ను డాక్టర్ వనజారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులు తయారు చేసిన ఎగ్జిబిట్స్ తమ ఆలోచనలకు అనుగుణంగా తయారుచేశారన్నారు. ఫోర్త్ స్టేట్ ఆఫ్ మ్యాటర్ ప్లాస్మా, ఏఐ రోబోట్, చంద్రయాన్ -3 , జీరో గ్రావిటీ, హిమో డయాలసిస్, సోలార్ కార్ వంటి ఎగ్జిబిట్స్ ఎంతో ఆకట్టుకున్నాయన్నారు. విద్యార్థులకు ఉత్తేజ పర్చే అనేక సైన్స్ అంశాలను వివరించి వారిలో నూతనోత్తేజాన్ని నింపారు. పాఠశాల కరస్పాండెంట్ దయాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సామూహిక హోమాలు

ధ్యానాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో హోమం నిర్వహిస్తున్న భక్తులు

చంపాపేట, ఫిబ్రవరి28: సంకష్టహర చతుర్థి పూజా కార్యక్రమాల్లో భాగంగా చంపాపేట డివిజన్ పరిధి కర్మన్‌ఘాట్‌లోని శ్రీ ధ్యానాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో కొలువై ఉన్న మహాగణపతికి ఆలయ పాలక మండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో సామూహిక హోమాలు, శాంతి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం భక్తులు అధిక సంఖ్యలో ఆలయంలో బారులు తీరి మహాగణపతి స్వామివారికి ప్రత్యేక పూజలు, సామూహిక హోమాలు నిర్వహించారు.

వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

ఎల్బీనగర్, ఫిబ్రవరి 28 : ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేం మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం గడ్డిఅన్నారం డివిజన్ వివేకానందనగర్‌కాలనీలో రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ ప్రేం మహేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రేం మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులు, పర్యావరణ సమస్యల నేపథ్యంలో ప్రజలు తరుచుగా పరీక్షలు చేయించుకుని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శంకర్, డివిజన్ బీజేపీ అధ్యక్షుడు జయప్రకాశ్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ ప్రేం మహేశ్వర్‌రెడ్డి

నూతన కార్యవర్గం

సైదాబాద్, ఫిబ్రవరి 28 : అఖిల భారతీయ మ్యారేజ్ బ్యూరోస్ వెల్ఫేర్ అసోసియేషన్ మలక్‌పేట నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షురాలుగా ఉషా ముదిరాజ్, గౌరవాధ్యక్షుడిగా బాబు రావు, ఉపాధ్యక్షుడిగా సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా సీ.హెచ్ చంద్రశేఖరాచారి, కోశాధికారిగా పండరి, సంయుక్త కార్యదర్శులుగా రాకేశ్‌కుమార్, దుర్గేశ్ రాజు, కార్యనిర్వహణ సరోజ, సుధాకర్, సుశీల, నరసింహ, మీడియా ఇన్‌చార్జిగా జగన్ మోహన్ ఎన్నికయ్యారు.

మహేశ్వరం ఎంపీపీగా వెంకటేశ్

బడంగ్‌పేట, ఫిబ్రవరి28: మహేశ్వరం ఎంపీపీగా టాస్‌తో కుండే వెంకటేశ్‌కు అదృష్టం వరించింది. మహేశ్వరం మండలంలో మొత్తం 13 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. బీఆర్ఎస్ పార్టీ ఎంపీపీగా ఉన్న రఘుమా రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎంపీపీ పదవికి, ఎంపీటీసీ పదవికి రాజీనామా చేశారు. దీంతో ఎంపీపీ ఎన్నికను బుధవారం 11.15నిమిషాలకు అధికారి శైలజ ప్రారంభించారు. బీఆర్ఎస్ పార్టీకి 7 ఎంపీటీసీ స్థానాలు, బీజేపీకి ఐదు ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. ఓటింగ్ లో బీఆర్ఎస్‌కు చెందిన సునీతా ఆంధ్యానాయక్ బీజేపీకి ఓటు వేయడంతో ఎన్నిక టై అయింది. దీంతో అధికారులు టాస్ వేశారు. టాస్‌లో బీజేపీ నుంచి కండే వెంకటేష్‌కు టాస్ అనుకూలంగా వచ్చింది.

సరుకులు అందజేత

సరుకులను పంపిణీ చేస్తున్న పిడిలైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ప్రతినిధులు

చాదర్‌ఘాట్, ఫిబ్రవరి 28: మలక్‌పేట లోని బధిరుల ఆశ్రమ పాఠశాలలో అనాథ విద్యార్థులకు పిడిలైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఫెవికాల్ చాదర్‌ఘాట్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఫెవికాల్ కంపెనీ ఆర్‌బీడీఎం అజయ్ ఠాకూర్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతలో భాగంగా సేవా కార్యక్రమాలను విధిగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో బీడీఈ ప్రసాద్ గోకుల్, సైట్ స్పెషలిస్ట్ రితిక్, క్లబ్ అధ్యక్షుడు రాజు చారి, ఉపాధ్యక్షులు సత్యమూర్తి పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

సమావేశంలో మాట్లాడుతున్న హయత్‌నగర్ ఉప కమిషనర్ తిప్పర్తి యాదయ్య

ఎల్బీనగర్, ఫిబ్రవరి 28 : పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని హయత్‌నగర్ సర్కిల్ ఉప కమిషనర్ తిప్పర్తి యాదయ్య కోరారు. హయత్‌నగర్ సర్కిల్ టౌన్ లెవల్ ఫెడరేషన్ సమావేశంలో హయత్‌నగర్ ఉప కమిషనర్ తిప్పర్తి యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప కమిషనర్ యాదయ్య మాట్లాడుతూ సర్కిల్ వ్యాప్తంగా పారిశుధ్య పనులను పకడ్బందీగా చేయడంతో పాటుగా గార్బేజీ వర్ణబుల్ పాయింట్స్ వద్ద చెత్త వేయకుండే చేసి పాయింట్స్‌ను ఎలిమినేట్ చేయాలన్నారు. పారిశుధ్య పనులపై ఆర్పీలు, ఎస్ఎఫ్ఏలు, సాట్ డ్రైవర్లు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి బలరాం , ఏఎంఓహెచ్ లావణ్య , టౌన్ లెవల్ ఫెడరేషన్ నాగభూషిణి, మహిళా సంఘాల, రిపోర్స్ పర్సన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయండి

హయత్‌నగర్, ఫిబ్రవరి 28:నగర హయత్‌నగర్ డివిజన్ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని కోరుతూ బుధవారం జీహెచ్ ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్‌ను ప్రధాన కార్యాలయంలో హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు.

పెండింగ్‌లో అభివృద్ధి పనులు

వనస్థలిపురం, ఫిబ్రవరి 28 పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కోరారు. బుధవారం జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎన్‌రెడ్డినగర్ నగర శివార ప్రాంతం అయినందున అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.

మజ్లిస్ పార్టీ మైనార్టీలను మోసం చేస్తుంది

సైదాబాద్/మలక్‌పేట, ఫిబ్రవరి 28 : పాతబస్తీ ప్రజలను మజ్లిస్ పార్టీ ఓట్ల కోసం ఉపయోగించుకుంటుందని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలే మరో సారి మోదీ సర్కార్‌ను ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. బీజేపీ భాగ్యనగర్ జిల్లా ఆధ్వర్యంలో బుధవారం విజయ సంకల్ప యాత్ర యాకత్‌పురా నియోజకవర్గంలోని ఐఎస్ సదన్ డివిజన్ వినయ్‌నగర్ కాలనీ చౌరస్తాలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్రమోదీ మరోసారి హ్యాట్రిక్ విజయ సాధించటం ఖాయమన్నారు. యాకుత్‌పురా, మలక్‌పేట నియోజక వర్గాల పరిధిలో ర్యాలీగా నిర్వహిస్తూ, పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభల్లో బీజేపీ నాయకులు ప్రసంగించారు. భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్ రెడ్డి, యాకుత్‌పురా నియోజకవర్గం ఇన్‌చార్జి వీరేంద్రబాబు, మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీ, ఐఎస్ సదన్, సైదాబాద్ డివిజన్ల కార్పొరేటర్లు జంగం శ్వేత, కొత్తకారు అరుణ, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్